ప్రజాశక్తి
సోమవారం 27, మార్చి 2023
5
శ్రీ సత్యసాయి

ఖాద్రీశుడి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి ,కదిరి టౌన్

పట్టణంలో ని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వెంకటశేషసాయి కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ తూర్పు రాజగోపురం వద్ద నుండి పూర్ణకుంభంతో ఆలయ ఛైర్మెన్ జరిపిటి గోపాల క్రిష్ణ, దేవస్థానం ప్రధాన అర్చకులు ఎవి.నరసింహచార్యులు, ప్రధాన అర్చకులు ఎడి పార్థసారథి చార్యులు తదితరులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యామములో జిల్లా న్యాయమూర్తులు, కదిరి స్థానిక కోర్టు న్యాయమూర్తులు, పోలీస్, రెవిన్యూ శాఖ అధికారులు, జ్యూడిషయల్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

గుత్తేదారులా..మజాకా..!

ఇటాచీతో కాలువలోని మురుగును ట్రాక్టర్‌లో వేస్తున్న దృశ్యం

హిందూపురం పురపాలక సంఘంలో గుత్తేదారులదే హవా. చేసిన పనికే మళ్లీ..మళ్లీ ప్రజా ధనాన్ని ఖర్చు చేసే విధంగా పనులు చేస్తున్నారు. ఈ విషయాలు ఇంజినీరింగ్ శాఖ అధికారులకు తెలసినప్పటికీ వారిచ్చే మామూళ్ల మత్తులో జోగుతున్నారే తప్ప ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీనికి నిదర్శనం పురపాలక సంఘ పరిధిలోని ధర్మపురం మీదుగా సూరప్పకుంట చెరువు నుంచి కొట్నూరు చెరువుకు అనుసంధానంగా ఉన్న నీటి పారుదల శాఖకు చెందిన ప్రధాన కాలువను రూ.16 లక్షలతో శుభ్రం చేయించడమే.

కాలువల్లోని మురుగు చెరువులోకి
దీని కోసం రూ.16 లక్షలు
ప్రజా ధనం వృథా
చెరువులో మురుగు
శుభ్రం చేయడానికి మళ్లీ ఖర్చు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘంలో మురుగు కాలువలను ప్రజలు ఆక్రమించుకుంటే...పురపాలక సంఘం వారు ఉన్న నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. పురపాలక సంఘంలో ఎనిమిదేళ్ల క్రితం ఆర్థిక సంఘం నిధులు రూ.3 కోట్లు ఉన్నాయి. వాటిని ఎలాగైనా ఖర్చు చేయాలని అప్పటి మున్సిపల్ కమిషనర్ కొంతమంది గుత్తేదారులతో కలిసి నీటి పారుదల శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా సురప్పకుంట నుంచి కొట్నూరు చెరువుకు అనుసంధానంగా ఉన్న ప్రధాన కాలువకు సిమెంటు పూసి నిధులను దుర్వినియోగం చేశారు. దీంతో పాటు ఈ కాలువకు చిన్న చిన్న కాలువలను అనుసంధానం చేయడం వల్ల గత సంవత్సరం కురిసిన వర్షాలకు అన్ని చెరువుల మరువలు పారాయి. వరద నీరు రోడ్డుపైకి వచ్చింది. ముక్కడి పేట, ఆర్‌టిసి కాలోని, ఆబాద్‌పేట, చైతన్యనగర్, బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ఆ సమయంలో పురపాలక సంఘం వారు నీటి పారుదల శాఖ వారిదే తప్పు అన్నట్లు చూపించి చేతులు దులుపుకున్నారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టు వరం అయితే, హిందూపురం పురపాలక సంఘం అధికారులకు, పాలకులకు, గుత్తేదారులకు కాలువలు వరంలా నిలిచాయి. ప్రతి సారీ కాలువల శుభ్రం పేరుతో లక్షలాది రుపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

విచ్చలవిడిగా నిధుల దుర్వినియోగం

హిందూపురం పురపాలక సంఘంలో పారిశుధ్యం కోసం నెలకు సుమారు రూ.50 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు ప్రధాన కాలువలు శుభ్రం పేరుతో సాధారణ నిధులను ఆసాధారణంగా ఖర్చు చేస్తున్నారు. పారిశుధ్య విభాగంలో 220 మంది కాంట్రాక్టు కార్మికులతో పాటు పర్మినెంట్ కార్మికులు, ట్రాక్టర్లు, జెసిబిలతో పాటు అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఉన్న కార్మికులు, సౌకర్యాలను ఉపయోగించుకుని కాలువలను శుభ్రం చేయించాల్సి ఉంది. అయితే వాటిని ఉపయోగించకుండా పెద్ద కాలువలను గుత్తేదారులకు అప్పగించి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని సక్రమైన పద్ధతిలో దుర్వినియోగం చేస్తున్నారు. వేగవంతంగా పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు అప్పగించినప్పటికీ దానికి తప్పని సరిగా కొన్ని నిబంధనలు ఉంటాయి. కాలువలోని మరుగు బయటకు వేసి, ఆ మురుగు బాగా ఎండిన అనంతరం దానిని సూదూర ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుంది. అయితే ఇలా చేయకుండా ఇటాచి సహాయంతో కాలువలోని మురుగును తీసి ట్రాక్టర్ ద్వారా సూరప్పకుంట చెరువు, కొట్నూరు చెరువుల్లోకి వేస్తున్నారు. కనీసం తరలించే సమయంలో అయినా జాగ్రత్తలు పాటిస్తున్నారా అంటే అదీ లేదు. కాలువ వద్ద మురుగును లోడ్ చేసుకుని చెరువు వరకు రోడ్డు వెంబడి ఆ మురును వేసుకుంటూ పోతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు పురపాలక సంఘ అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక్క పైసా సైతం ఖర్చు కాని పనికి రూ.16 లక్షలు దుర్వినియోగం చేస్తున్నారు. తీసిన మురుగును చెరువులోకి వేయడం వల్ల మళ్లీ చెరువు పూడిక పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారు.

కిలోమీటర్ పరిధిలో ఎక్కడైనా వేయొచ్చు

కాలువలోని నుంచి తీసిన మురుగును తీసిన ప్రాంతం నుంచి ఒక కిలోమీటర్ పరిధిలో ప్రజలు అభ్యంతరం తెలుపని చోట ఎక్కడైనా వేయవచ్చు. అదే విషయాన్ని గుత్తేదారులకు చెప్పాం. అయితే చెరువులో వేయరాదని గుత్తేదారులకు సూచించాం.

- సురేష్ అసిస్టెంట్ ఇంజనీయర్

గొర్రెలు, మేకల పెంపకానికి కేంద్రం చేయూత

నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా రూ.50 లక్షలు సబ్సిడీ
యూనిట్ కాస్ట్ రూ.12 లక్షల నుంచి రూ.కోటి వరకు
అన్ని సామాజిక వర్గాలవారూ అర్హులే
జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.సుబ్రమణ్యం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పాడి పరిశ్రమ, మాంసం ఉత్పత్తులు పెంపుదల చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్‌ఎల్‌ఎం) పథకం ద్వారా కోళ్లు , గొర్రెలు, మేకలు, ఆవులు, పందులు పెంపకానికి చేయూత అందిస్తోంది. యూనిట్ విలువ రూ.12 లక్షల నుంచి రూ.కోటి వరకు రుణం పొందవచ్చు. అందులో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తూ ప్రోత్సహిస్తోంది. ఈ పథకం కింద అన్ని కులాలు, మతాల వారు రుణం పొందవచ్చు. ఈ పథకం అమలులో ఉండి 2 సంవత్సరాలు కావస్తున్నా జిల్లాలో ఇద్ధరు అభ్యర్థులు మాత్రమే యూనిట్ నెలకొల్పుతున్నారు. గుత్తిలో ఒకరు, శ్రీసత్యసాయి జిల్లాలో మరొకరు యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. 44 మంది రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు. యువత స్వశక్తితో ఎదిగేందుకు చక్కటి అవకాశాన్ని కేంద్రం కల్పిస్తోంది. జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.సుబ్రమణ్యం ఆదివారం ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు.

ప్రశ్న : ఏ యూనిట్‌కు రుణాలు ఇస్తారు ?

జవాబు : నేషనల్ లైవ్ మిషన్ ద్వారా రూ.కోటి విలువ గల యూనిట్ ఏర్పాటు కోసం రుణం పొందవచ్చు. ఆ పథకం ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ప్రభుత్వం నుంచి రూ.50 లక్షలు సబ్సిడీ ఇస్తారు. రూ.40 లక్షలు బ్యాంక్ రుణం, లబ్దిదారుడి వాటా రూ.10 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ యూనిట్ కింద 500 గొర్రెలు, 25 పొట్టేళ్లు ఇస్తాం.

ప్రశ్న : అంత కంటే తక్కువ రుణాలు ఇస్తారా ?

జవాబు : రూ. కోటి యూనిట్ ఏర్పాటుకు లబ్ధిదారులు ఆసక్తి చూపకపోవడంతో ప్రభుత్వం మార్పులు చేసింది. యూనిట్ కాస్ట్ ఎక్కువగా ఉండడంతో బ్యాంకులు ష్యూరిటీ లేకుండా లోన్లు ఇవ్వడం లేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎన్‌ఎల్‌ఎం నిబంధనలు సడలించి సులభతరం చేసింది. కొన్ని మార్పులు చేసి యూనిట్లను ఐదు విభాగాలుగా విభజించింది. రూ.12 లక్షల రుణం యూనిట్‌కు 105 గొర్రెలు, రూ.40 లక్షలు యూనిట్‌కు 210 గొర్రెలు, రూ.60 లక్షలకు 315 గొర్రెలు, రూ.80 లక్షల యూనిట్‌కు 420 గొర్రెలు, రూ.కోటి అయితే 525 గొర్రెలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందులో ఏ యూనిట్ ఎంచుకున్నా 50 శాతం సబ్సిడీ లభిస్తుంది.

ప్రశ్న : ఇతర పశుపక్షాదుల పెంపకానికి రుణం ఇస్తారా ?

జవాబు : నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెలు, మేకలు, పందులు, ఆవులు, దేశవాళి కోళ్లు, వంటి యూనిట్‌లు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. పందులు, ఆవులను పోషించవచ్చు. ఎన్ని పశువులు పెడితే అంతమేరకు ఆర్థిక సహకారం అందిస్తారు. అన్ని బ్యాంకులు ఎంపిక చేసిన లబ్ధిదారులు మాత్రమే రుణాలు పొందే ఆస్కారం ఉంది. పందుల పెంపకానికి రూ.50 లక్షల వరకు రుణం ఇస్తారు. 50 శాతం సబ్సిడీ ఉంటుంది.

ప్రశ్న : యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వ నిబంధనలు ఏమిటి ?

జవాబు : ఎన్‌ఎల్‌ఎం ద్వారా ఏర్పాటు చేయబోయే యూనిట్‌కు కనీసం 5 ఎకరాల భూమి సొంతం, అద్దెదైనా కలిగివుండాలి. సొంతమైతే సంబంధిత పత్రాలు, అద్దెదైతే అద్దె లీజు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. గొర్రెల పెంపకానికైతే 5 ఎకరాల భూమి ఉండాలి. షెడ్ నిర్మాణం, మేత, పెంపకం వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలి. ఆ సౌకర్యాలన్నీ పరిశీలించిన తరువాతనే రుణాలు మంజూరవుతాయి.

ప్రశ్న : దరఖాస్తు చేసుకోవడం ఎలా ?

జవాబు : నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకానికి ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారునికి బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రుణం ఎంత తీసుకోవాలని అనుకుంటున్నారో ఆ మేరకు ష్యూరిటీ, స్థలం పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. బ్యాంకు విల్లింగ్ లెటర్ తీసుకోవాలి. అన్ని గుర్తింపు కార్డులు ఒరిజినల్ డాక్యుమెంట్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో nlm.udyamimitra.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న పత్రాలను జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో సమర్పించాలి.

ప్రశ్న : ఎంపిక విధానం ఎలా ఉంటుంది ?

జవాబు : ఎన్‌ఎల్‌ఎంకు రాష్ట్ర స్థాయిలో అనిమల్ హజ్బెండరీ డైరెక్టర్ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్ర, కేంద్ర స్థాయిలో రెండు కమిటీలు ఉంటాయి. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. బ్యాంకు లోన్ శాంక్షన్ అయిన తరువాత 25 శాతం, యూనిట్ గ్రౌడింగ్ సమయంలో మిగతా 25 శాతం సబ్సిడీ వస్తుంది. బ్యాంకు లోన్ అవసరం లేదనుకుంటే లబ్ధిదారులు సొంతంగా కూడా పెట్టుబడి పెట్టుకోవచ్చు.

చట్ట సభల్లో యువతీ యువకులకు అవకాశం

ప్రతి ఏటా డిసెంబర్‌లో
జాబ్ క్యాలెండర్ విడుదల
టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
యువగళం పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి-ఓబులదేవర చెరువు

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువతీ యువకులకు చట్ట సభల్లో 40 శాతం అవకాశం కల్పిస్తామని, ప్రతి పేటా డిసెంబర్‌లో జాబ్ క్యాలెండర్ విలడుదల చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన యువగళం పాదయాత్ర 51వ రోజు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం ఓబులదేవర చెరువు మండలంలోని సున్నంపల్లి క్రాస్ విడిది కేంద్రం నుంచి ఆదివారం ప్రారంభించారు. మహిళలు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. రామయ్యపేటలో లోకేష్ మహిళలతో, గౌనిపల్లిలో ఎస్సీలతో సమావేశమయ్యారు. అల్లపల్లిలో ఆటో వర్కర్లతో భేటీ నిర్వహించారు. పగడాలపల్లిలో యువతతో ముఖాముఖి నిర్వహించారు. పలు సమస్యలను యువకులు, మహిళలు, ఆటో డ్రైవర్లు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ అధికారంలోకి రాగానే అందరి సమస్యలనూ పరిష్కరిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. 2024లో టిడిపి గెలుపు ఖాయమని జోష్యం చెప్పారు. టిడిపి హయాంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. చంద్రబాబు నాయుడు బిసిలకు పెద్దపీట వేశారన్నారు. జగన్ ప్రభుత్వంలో బిసిలకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే చట్ట సభల్లో యువతీ యువకులకు 40 శాతం అవకాశం కల్పిస్తామని చెప్పారు. విద్యార్థులకు, యువతకు అండగా ఉంటామన్నారు. ప్రతి ఏటా డిసెంబర్‌లో జాబ్ క్యాలెండర్ విడుదల చేసే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆదాయం పెంచేలా చూడాలన్నారు. ప్రయివేటు సంస్థలను తీసుకురావాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రయివేటు సంస్థలు మన రాష్ట్రంలోకి రాకపోగా.. ఉన్న సంస్థలు పక్క రాష్ట్రాలకు వెళు_న్నాయని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని తెలిపారు. సిఎం జగన్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. సొంత తల్లి, చెల్లి, ఎమ్మెల్యేలు కూడా నమ్మడం లేదని విమర్శించారు. 2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెట్టారని, వారికి వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

వినతిపత్రాలను అందజేస్తున్న మహిళలు

రామయ్యపేటలో మహిళల సమావేశంలో మాట్లాడుతున్న నారా లోకేష్

ఆత్మరక్షణ విద్య అందరికి అవసరం

ప్రజాశక్తి-హిందూపురం

ఆత్మరక్షణ విద్య అందరికి అవసరమని ఎల్‌ఆర్‌జి ప్రిన్సిపల్ ప్రసాద్ పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండలం ఎల్‌ఆర్‌జి పాఠశాలలో కరాటే మాస్టార్ రఫీక్ ఆహ్మాద్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు బెల్టు పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షలో 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు వివిధ బెల్టులను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్‌రెడ్డి, ఎఒ సంజీవరెడ్డి మాట్లాడుతు ప్రతి విద్యార్థికి ఆత్మరక్షణ విద్య అవసరమన్నారు. ముఖ్యంగా బాలికలకు ఈ విద్య ఎంతోగానో ఉపయోగపడుతుందని తెలిపారు. దీన్ని దృష్టిలో వుంచుకొని పాఠశాలలో కరాటే కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కరాటే విద్యతో పాటు పాఠశాలలో వ్యాయమ విద్యకు సైతం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రియాజ్‌బాషా, లక్ష్మినారాయణ, ప్రవీణ్‌కుమార్, శివరాజ్, హరి వ్యహరించారు. ఈ కార్యక్రమంలో కటాటే మాస్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్

మోడీ ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం

చలో ఢిల్లీ గోడపత్రికల విడుదలలో సిఐటియు, రైతు సంఘం నాయకులు



సమావేశంలో పాల్గొన్న ఇంతియాజ్, తదితరులు



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

గుడిబండ : రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం. సిఐటియు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్ పిలుపునిచ్చారు గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రైతు సంఘం, వ్యవసాయ కార్మికుల సంఘం, ఎస్‌ఎఫ్‌ఐ, అంగన్వాడీ, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులతో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇంతియాజ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల కోసం ఏప్రిల్ 5న సిఐటియు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్, అంగన్వాడీ యూనియన్ లీడర్లు శ్రీదేవి, ఉషారాణి, ఆశ వర్కర్ల యూనియన్ లీడర్లు సౌభాగ్యమ్మ, అంజమ్మ, యశోద, లక్ష్మితో పాటు రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మరో పోరాటానికి సిద్ధమైనట్లు సిఐటియు, రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబందించిన గోడపత్రికలను ఆయా సంఘాల నాయకులు ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జిఎల్ నరసింహులు, జగన్మోహన్, రామ్మోహన్, కృష్ణ నాయక్, రైతు సంఘం నాయకులు నాగరాజు, కెవిపిఎస్ నాయకులు నారాయణ, ఎస్‌ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. కేరళ తరహా రైతు రుణమాఫీ చేయాలని విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో రూ.2 లక్షల కోట్లకు పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలపెట్టిన ఈ పోరుకు కార్మికులు కర్షకులు నిరుద్యోగులు కలిసిరావాలని పిలుపునిచ్చారు.

సోమందేపల్లి : మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘ, రైతు సంఘాలు, కౌలు రైతు సంఘ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు వారు చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప , జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ , సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, రవి, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు శీలా నారాయణస్వామి, బెస్త క్రిష్టప్ప, ఉప్పర కిష్టప్ప, ఈడిగ నాగరాజు , రైతు సంఘం కార్యకర్తలు రామాంజనప్ప, కదిరప్ప, ఐద్వా మండల నాయకులు లలితా బాయి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : ఏప్రిల్ 5న చేపట్టిన ఛలో ఢిల్లీ పోస్టర్లను సిఐటియు ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ అతిధి గృహం వద్ద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ , మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్న, వజ్రం నాగప్ప, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బావమ్మ, నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్,ఆటో యూనియన్ నాయకులు రెడ్డప్పరెడ్డి, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

28న వాహనాల వేలం

బుక్కపట్నం : బుక్కపట్నం పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ కేసులలో పట్టుబడ్డ వాహనాలను ఈనెల 28న బుక్కపట్నం పోలీస్ స్టేషన్ వద్ద వేలం వేయనున్నట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. వేలంలో పాల్గనువారు ప్రభుత్వము నిర్ణయించిన ధరలో 10 శాతం ధరావత్తు చెల్లించి 28వ తేదీన ఉదయం 10 గంటలకు వేలంపాటలో పాల్గొనాలని కోరారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వారు ఆధార్ కార్డుతో వచ్చి తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

గ్రంథాలయం తనిఖీ

చెన్నేకొత్తపల్లి : చెన్నేకొత్తపల్లి శాఖా గ్రంథాలయాన్ని సంస్థ చైర్మన్ ఎల్ఎమ్. ఉమా మోహన్ రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. గ్రంథాలయానికి సంబందించిన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్ఎం. మోహన్ రెడ్డి, గ్రంథాలయశాఖాధికారి కృష్ణయ్య, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

2న ఉచిత కంటి వైద్యశిబిరం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని బాలుర ఉన్నతపాఠశాలలో యువర్స్ పౌండేషన్ సౌజన్యంతో ఏప్రిల్ 2న ఉచితకంటి వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు యువర్స్ పౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి సుంకుసుకుమార్ తెలిపారు. ఈ మేరకు యువర్స్ పౌండేషన్ ప్రతినిధులు స్థానిక స్వాతి క్లినిక్‌లో కంటి వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం విడుదలచేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈక్యాంప్ చైర్మన్‌గా చాంద్‌బాషా వ్యవహరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ కోశాధికారి రాధాక్రిష్ణ, సభ్యులు డాక్టర్ సుబ్బారావు, చాంద్‌బాషా, పీఆర్డీ జయరాం, బండి నాగేంద్ర, నామాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

గుడిబండ : మండల పరిధిలోని కరికెర, హిరేతుర్పి, గొల్లహట్టి గ్రామాలకు చెందిన పలువురు యువకులు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. ఆయా గ్రామాలకు చెందిన మంజునాథ్, శివరాజ్, కృష్ణ తదితరులు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ తాము చాలా ఏళ్లుగా వైసిపిలో పనిచేశామని కానీ పార్టీ తమకు ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని అన్నారు. దీంతో తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చెప్పారు. నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో తాము కూడా పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరికెర పంచాయతీ మాజీ సర్పంచి తిప్పేస్వామి. కెఎన్. పల్లి సర్పంచి మహాలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఉపాధిపై సర్వే

హిందూపురం : బాలయేసు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో ఆదివారం రూరల్ మండలం కొటిపి పంచాయతీ ఇస్లాంపురం గ్రామంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వాలెంటీర్లు విద్య, ఉపాధిపై ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతు గ్రామంలో చదువుకున్న యువత ఎంత మందికి ఉపాధి లేక ఉన్నారన్నారు. చదువు లేని వారు ఎంత మంది ఉన్నారనే దానిపై సర్వే నిర్వహించి సర్వే రిపోర్టును శ్రీ కష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగానికి సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అశ్వర్థ నారాయణ, అధ్యాపకులు రఘు, హరీష్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

స్పందనకు అధికారుల హాజరు తప్పనిసరి

పుట్టపర్తి అర్బన్ : స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్ నుంచి ఆదివారం ఒక ప్రకటన విడుదల అయింది. స్పందన కోసం వచ్చే అర్జీదారులు తమ సమస్యలపై అర్జీలను కలెక్టర్‌కు ఇవ్వచ్చుని చెప్పారు.ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్జీలు స్వీకరిస్తారని వివరించారు.

ఆటో కార్మికుల సంఘీభావం

పుట్టపర్తి రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు పుట్టపర్తి ఆటో కార్మికులు తమ సంఘీభావం తెలిపారు. ఆదివారం ఓడిసి మండలంలోని గౌనిపల్లి సమీపంలో పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.పుట్టపర్తి ఆటో కార్మికుల సమస్యలను ఆయనకు తెలపడానికి వచ్చిన ఆటో కార్మికులు తాము పడుతున్న కష్టాలను వివరించారు. ఆటో కూడా కొనలేని నిరుపేద డ్రైవర్లు చాలామంది ఉన్నారని ప్రత్యేకంగా ఆటో కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గాజుల రామాంజనేయులు, షామీర్, శేషు, యాసీన్‌తో పాటు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆటో కార్మికులు

అణచివేత రాజకీయాలపై పోరాడుతాం : కాంగ్రెస్

గాంధీ విగ్రహం ఎదుట కళ్లకు నల్ల బట్ట కట్టుకుని దీక్ష చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

కేంద్రంలో అధికారంలో ఉన్నా మతతత్వ బిజెపి చేస్తున్న అణచివేత రాజకీయాలపై కాంగ్రెస్‌తో పాటు దేశ పౌరులందరు పోరాటాం చేయాల్సిన సమయం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సుధాకర్ పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు నల్ల రిబ్బన్ ధరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫైవ్ ల్యాంప్ సర్కిల్ వద్ద గాంధీ విగ్రహం ఎదుట కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని సంకల్ప సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్, సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్ మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో ఉన్నా మోదీ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీలకు కట్టబెడుతోందన్నారు. ఇది తప్పు అని చెప్పిన వారిని దేశ ద్రోహులుగా చిత్రికరిస్తు అణిచివేస్తోందన్నారు. భారత్ జోడో యాత్రతో అన్ని వర్గాల ప్రజలు రాహుల్‌కు మద్దతు తెలిపారని దీనిని చూసి ఓర్చుకోలేక రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ గట్టిగా పోరాడుతోందని అందుకే కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీ పై బనాయించిన అక్రమ కేసును ఎత్తివేయాలన్నారు. ఆయనపై విధించిన అనర్హత వేటును ఎత్తివేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. నిర్బంధాలకు, అక్రమ కేసులకు భయపడే ప్రశక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు హరిత, పట్టణ అధ్యక్షులు శ్యామ్ కిరణ్, లేపాక్షి మండల కన్వీనర్ రామాంజనేయులు, రూరల్ కన్వీనర్ హనుమంతరాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, పట్టణ జనరల్ సెక్రెటరీ కలీం, పట్టణ వైస్ ప్రెసిడెంట్ షాహిద్, బీ బ్లాక్ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు ఫైరోజ్, అమనుల్లా, అనంత్ కుమార్, యూనూస్, జమీవుల్లా, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రామగిరి

నారాలోకేష్ చేపట్టి యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత, టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 151 ఎమ్మెల్యేలు ఉన్నారని సీఎం జగన్ ఇన్నిరోజులు విర్రవీగారని అన్నారు. ఇక పొద్దు వాలుతోందని,ఆయన జైలుకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. అనంతరం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంబంధించిన విషయాలను చర్చించారు. ఇప్పటివరకు 15 నియోజకవర్గాల్లో పాదయాత్ర జరిగిందని వాటన్నింటికీ మించి రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలో పాదయాత్ర జరగాలని వారు కోరారు. ఈ నెల 30న చెన్నేకొత్తపల్లి మండలంలోకి పాదయాత్ర ప్రవేశిస్తుందనిఆ రోజు నుంచి ధర్మవరంలో పాదయాత్ర ముగిసే వరకు ప్రతి కార్యకర్త, నాయకుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను మండలాలు వారిగా గుర్తించి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మడకశిరలో యోగివేమన విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - మడకశిర

మడకశిర నియోజకవర్గ కేంద్రంలో ఏపి రెడ్డిసంఘం నేతృత్వంలో ప్రజాకవి యోగివేమన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. వాల్మీకి సర్కిల్ నుంచి అమరాపురం రోడ్డు లోని గుండుమల గ్రామ మలుపు వరకు ర్యాలీ చేపట్టారు. ఈర్యాలీలో నగర మహిళలు జ్యోతులు , పూర్ణకళశాలతో రెడ్డిసంఘ ప్రతినిధుల వెంట నడిచారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహావిష్కరణ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎపి రెడ్డిసంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రెడ్లలో ఐక్యతకు అందరం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా స్థానిక శాసనసభ్యులు తిప్పేస్వామి మాట్లాడుతూ సంఘ ప్రతినిధులు మడకశిరలో కళ్యాణమంటపం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని అడిగారని వారు కోరినచోట స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కశిరెడ్డి వేంకటశివారెడ్డి, గౌరవాధ్యక్షులు గట్టిరెడ్డి బయపరెడ్డి, దండు దామోదరరెడ్డి, నాయకులు రేనాటి నాగేశ్వరరెడ్డి, మీడియా ఇన్ చార్జి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైటి. ప్రభాకర రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, ఆనంద రంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కేశవ రెడ్డి తదితరులతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్య

లేపాక్షి : మండలం పరిధిలోని కోడిపల్లికి చెందిన యువకుడు ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన క్రిష్టప్ప, మంజులమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. వారిలో పెద్దవాడైన పవన్ కుమార్ పదవ తరగతి వరకు చదివి బెంగుళూరులో పనిచేసుకుంటూ ఉండేవాడు. అయితే కొద్ది రోజుల నుంచి కోడిపల్లిలోనే ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో ఆర్థికసమస్యలు తోడు కావటంతో గ్రామం బయట చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జీన్స్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

లేపాక్షి : మండలం పరిధిలోని దేనిమ్ జీన్స్ ఫ్యాక్టరీలో శనివారం అర్ధరాత్రి సమయంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. జీన్స్, ఇతర ముడిసరుకులు నిల్వ ఉంచిన గోడౌన్ వద్ద మంటలు చెలరేగిన ఘటనను చూసిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు సుమారు ఎనిమిది గంటలు కష్టపడి మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారిస్తున్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిఉండవచ్చునని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గోడౌన్‌లో ఎగిసిపడుతున్న మంటలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రొద్దం : మండలంలోని గౌరాజుపల్లి సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామానికి చెందిన రామ్మోహన్ అనే వ్యక్తి రొద్దం వైపు ద్విచక్ర వాహనంలో వస్తుండగా గ్రామ సమీపంలో పొలాల్లో నుంచి అదే గ్రామానికి చెందిన చంద్ర శేఖర్ రెడ్డి అనే వ్యక్తి ట్రాక్టర్ తో రావడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహదారుడు రామ్మోహన్ తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రథమ చికిత్స అనంతరం క్షతగాత్రుడిని హిందూపురం ఆసుప్రతికి తరలించారు.

బీచిగానిపల్లిలో ఘర్షణ

పరిగి : మండలం బీచిగానిపల్లిలో పాత కక్షల కారణంగా రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈఘర్షణలో పలువురికి గాయాలు అయ్యాయి. అందుకు సంబందించి గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామపంచాయతీ సర్పంచి బాలాజీపైన, ఇటీవలే ఒక కేసు విషయంలో స్టేషన్ వద్ద విచారణ కోసం వచ్చిన వ్యక్తిపైనా అదే గ్రామానికి చెందిన గంగరాజు మరో ఇద్దరూ దాడికి పాల్పడ్డారు. వీరు పోలీస్ స్టేషన్ ముందే గొడవకు దిగిన సంఘటన తెలిసిందే. ఈ పాత కక్షలతో ఆదివారం గ్రామంలో బాలాజీ వర్గానికి చెందిన మల్లేష్‌పై అదే గ్రామానికి చెందిన గంగరాజు గొడవకు దిగాడు. ఈ ఘర్షణలో మల్లేష్‌తో పాటు గంగరాజు, గంగరాజు తల్లి గాయపడ్డారు. ఈ సంఘటనపై గ్రామస్తులు మాట్లాడుతూ కొందరు వ్యక్తుల వల్ల గ్రామంలో గొడవలు జరుగుతున్నాయని అన్నారు. ఒక వర్గాన్ని దృష్టిలో పెట్టుకుని ఘర్షణ వాతావరణం సృష్టించి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని వాపోయారు. ఘర్షణ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ ఘర్షణపై ఇరువర్గాలపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

ఆహ్లాదకరం.. అభయాంజనేయ ఆలయం

పర్యాటకులను ఆకర్షిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయం

ఆలయ నిర్వాహకుడు సునీత శంకరలాల్‌నాయక్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

గోరంట్ల- ధర్మవరం ప్రధాన రహదారిలో కరావులపల్లి తండా గ్రామం వద్ద నిర్మించిన అభయ ఆంజనేయస్వామి క్షేత్రం రోజురోజుకు ఎంతో అభివద్ధి చెందుతూ పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది. పుట్టపర్తి, బెంగళూరు వెళ్లే ప్రయాణికులు ఇక్కడ ఆగకుండా వెళ్లలేనంతగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది. ఇక్కడున్న అభయ ఆంజనేయ స్వామి, శివాలయం పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి.కరావులపల్లి తండాకు చెందిన సునీత శంకర్‌లాల్‌నాయక్ తన సొంత నిధులతో అభయాంజనేయ స్వామి, దాని పక్కనే శివాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాల వద్ద ప్రతి ఏడాది శ్రీరామనవమి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్లబండ్లు, కుస్తీ పోటీలు ప్రతి ఏడాది నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇంకో అడుగు ముందుకేసి 60 లక్షల రూపాయలు వ్యయంతో మహాశివుని విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన కళాకారులతో నిర్మించిన ఈ విగ్రహం ఎంతో ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుడు సునీత శంకర్ లాల్ నాయక్ ప్రజాశక్తితో మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీరామ నవమి ఉత్సవాలను మూడు రోజులు పాటు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా మహాశివుని విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని చెప్పారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజులు పాటు నిర్వహిస్తామని రెండు రోజులు పాటు యజ్ఞ యాగాలు నిర్వహించి 30న శివుని విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నామని చెప్పారు. అనంతరం అదే రోజున ఎడ్లబండ్ల పోటీలో నిర్వహిస్తున్నమని ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 60 వేలు, రెండవ బహుమతిగా రూ. 50 వేలు, మూడవ బహుమతిగా రూ. 40 వేలు, నాలుగో బహుమతిగా రూ. 30వేలు, ఐదవ బహుమతిగా రూ. 20 వేలు ఇవ్వనున్నామని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ప్రతి ఏడాది ఈ ఉత్సవాలు జరుపుతున్నామని ఈసారి శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల నుండి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా జడ్జిలు, గిరిజన సంఘం నాయకులు ఈశ్వరుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొననున్నారని వారు తెలిపారు.

తండాకే తలమానికం : జెడ్పీటీసీ

కరావులపల్లి తండా వద్ద అభయ ఆంజనేయ స్వామి దేవాలయం, ఈశ్వరుని విగ్రహాలు ఏర్పాటు చేయడం కరావులపల్లి తాండాకే తలమానికంగా మారిందని వీటి నిర్మాణం వలన తమ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు వచ్చాయని గోరంట్ల జెడ్పీటీసీ పాలే జయరాం నాయక్ అన్నారు. ఈ ప్రాంతం రోజురోజుకు అభివృద్ధి చెందుతూ పర్యాటకులను ఆకర్షిస్తోందని, అంతేకాక విశ్రాంతి కేంద్రంగా విరాజిల్లు తోందని ఆయన తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ, శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొనాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:HINDUPURAM
O.S. No:199/2022

Between:
M.S.Anitha ...Plaintiff
And
Perugu Naveen Kumar ...Defendant
To

NOTICE TO THE DEFENDANT

Perugu Naveen Kumar S/o P.Thimma reddy. . Aged 32 years, Business, D.No. 3-150, Kotipi Village, Hindupuam Mandal, Sri Sathya Sai Dist.

The plaintiff filed the above suit against you for recovery of the suit amount on the file of Hon'ble Principal Junior civil judge court, Hindupuram and the same is posted to 31-3-2023 for your appearance in person or through an advocate. If you failed to appear on that day you will be set ex-parte and the matter will be decided in your absence.

By the order of court
C.RAMACHANDRA REDDY
ADVOCATES FOR PETITIONER-PLAINTIFF
HINDUPURAM

ఎమ్మెల్యే పై లోకేష్ ఆరోపణలు అవాస్తవం : వైసిపి

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిపై నారా లోకేష్ చేసిన ఆరోపణలు అవాస్తవమని వైసిపి నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సత్యసాయి పేరును కూడా సరిగా పలకలేని లోకేష్ ఎవరో రాసిచ్చిన స్క్రిప్టులో శ్రీధర్ రెడ్డిని దోపిడీదారుడు అని ఆరోపించడం మంచిది కాదన్నారు. సత్యసాయి జిల్లాను తెచ్చిన ఘనత శ్రీధర్‌రెడ్డిదేనని అన్నారు. నియోజకవర్గంలో 193 చెరువులకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డిఎస్ కేశవరెడ్డి, కన్వీనర్లు రంగారెడ్డి, నర్సారెడ్డి, వ్యవసాయ మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్లు తిప్పన్న, శ్రీలక్ష్మి, నెట్ కేఫ్ డైరెక్టర్ మాధవరెడ్డి, కేశప్ప తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు: అనంతపురం జిల్లా:
1.అనంతపురం అర్బన్ 2.అనంతపురం క్రైం, 3.అనంతపురం రూరల్ 4.కూడేరు 5.రాప్తాడు 6.వజ్రకరూర్ 7.పామిడి 8.కళ్యాణదుర్గం రూరల్ 9.కంబదూరు
శ్రీ సత్యసాయి జిల్లా: 1.హిందూపురం రూరల్ 2.పెనుకొండ రూరల్ 3.ధర్మవరం రూరల్ 4.పుట్టపర్తి కలెక్టరేట్ 5.పుట్టపర్తి క్రైం 6.కొత్తచెరువు రూరల్ 7.ముదిగుబ్బ రూరల్ 8.ఓ.డి. చెరువు రూరల్, 9.తాడిమర్రి 10.రొళ్ల. 11.అమడగూరు 12.గోరంట్ల రూరల్.

విద్యార్హత: 10వ తరగతి లేదా ఇంటర్ పాస్/ఫెయిల్

ఇంటర్వ్యూ తేది: 03-04-2023

అడ్రస్:
పాత విఆర్ఎల్ ట్రాన్స్‌పోర్టు గొడౌన్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, బళ్లారిరోడ్డు, అనంతపురం.
సెల్: 9490099311, 9490099312.

ఎంప్లాయీస్ యూనియన్ నాయకుల చర్చల్లో సానుకూల స్పందన

ప్రజాశక్తి, కదిటౌన్

సత్యసాయి జిల్లా ఆర్టీసీ ప్రజా రవాణా అధికారితో ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కమిటీ జరిపిన చర్చలలో సానుకూలంగా స్పందించినట్లు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 28న అన్ని డిపోల వద్ద ఎర్రబ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ నిర్వహించే కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు చెప్పారు. ఆయా డిపోలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సానుకూలంగా పరిశీలిస్తామని డిపిటివో హామీ ఇచ్చారని చెప్పారు. పెనుగొండ మరియు ధర్మవరం డిపోలో పెండింగ్ ఉన్న వారందరికీ కూడా ఎఎస్ ఇంక్రిమెంట్లు సత్వరమే వేయడానికి అంగీకరించారన్నారు. ఈ చర్చలలో రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు కేబీఎన్ రెడ్డి, జివైపి రావు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణస్వామి, రీజినల్ ట్రెజరర్ రమణప్ప, జిల్లాలోని ఆయా డిపోల కార్యదర్శులు శంకర్, మల్లికార్జున, వెంకటేశులు, రంగనాథ్, శ్రీనివాసులు, ముస్తఫా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అధికారితో చర్చల్లో పాల్గొన్న నాయకులు

నారాలోకేష్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

నారా లోకేష్‌కు ఘన స్వాగతం

గోరంట్ల : నారా లోకేష్‌కు మాజీ ఎమ్మెల్యే పార్థసారథి ఘన స్వాగతం పలికారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మండలంలోని గోనివారిపల్లి వద్ద ప్రవేశించింది. ఈ సందర్భంగా బికె. పార్థసారధి గజమాలతో లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో పాటు రెడ్డి చెరువు కట్ట వరకు నడిచారు. మలసముద్రం పంచాయతీ సర్పంచి సువర్ణ అశ్వత్ రెడ్డి పూల చెట్లపల్లి వద్ద లోకేష్‌కు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి నరసింహులు, ఎల్ఎన్ నారాయణస్వామి, బాలకృష్ణచౌదరి, బాలాజీ, నరేంద్ర, నీలకంఠారెడ్డి తదిరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి గుడిబండ

అంగన్వాడీలను మరింత విస్తరింపజేసి వాటిని బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగానే గుడిబండలో ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. ఆదివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐసిడిఎస్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలోని అగలి, అమరాపురం, గుడిబండ, రొళ్ళ, మడకశిర ఐదు మండలాలకు కలసి ఒక ఐసిడిసి ప్రాజెక్టు మాత్రమే మడకశిరలో ఉండేదన్నారు. దీంతో అగళి, అమరాపురం నుంచి మడకశిరకు అంగన్వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి రావడానికి దాదాపు 35 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అమరాపురం మండలంలోని హేమావతి, బసవన్నపల్లి, అమరాపురాన్ని ఒక సెక్టారుగానూ, గుడిబండ మండలంలోని రాళ్లపల్లి, మందలపల్లి, గుడిబండ, మోరుబాగల్‌ను కలిపి ఒక సెక్టారుగానూ ఏర్పాటు చేసి గుడిబండలో రెండవ ఐసిడిఎస్ ప్రాజెక్టును ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకాన్ని అంగన్వాడీ సెంటర్లలో ప్రవేశపెట్టిందని వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు పౌష్టికాహారంతో పాటు క్రమశిక్షణ నేర్పి వారి విద్యాభివృద్ధికి అంగన్వాడీ నుంచే పునాదులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ లక్ష్మి కుమారి సిడిపిఒలు నాగమల్లేశ్వరి, పద్మావతి, యూనియన్ లీడర్లు శ్రీదేవి, ఉషా, సూపర్వైజర్లు శ్రీవాణి, కమలమ్మ, సన్నమ్మ, .అరుణ, శంకరమ్మతో పాటు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.